

మార్కెట్లకు, పార్కింగ్ స్థలాలకు టెండర్లు స్వీకరణ

ప్రజాశక్తి- తిరుపతిటౌన్: తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని మార్కెట్లకు, పార్కింగ్ స్థలాలకు సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలంకు ఈనెల 13వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చునని మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ సముదాయం, రామచంద్ర గుంటకట్ట కూరగాయల మార్కెట్, జంతువధశాల, పార్కింగ్ స్థలాలకు మార్చి 31, 2025 వరకు రుసుము వసూలు చేసుకొనుట కొరకు సీల్డ్ టెండర్, బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 16వ తేదీ పూర్తి చేసిన టెండర్లను స్వీకరిస్తామని, తదుపరి సీల్డ్ టెండర్, బహిరంగ వేలం పద్ధతిలో 18వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు నగరపాలక సంస్థ కార్యాలయంలో సంప్రదించవచ్చని కమిషనర్ తెలిపారు.

తిరుమలలో పెరిగిన రద్దీ

- దర్శనానికి 18 గంటలు
- భక్తులతో నిండిపోయిన 31 కంపార్టుమెంట్లు

ప్రజాశక్తి- తిరుమల

తిరుమలలోని వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని 31 కంపార్ట్‌మెంట్లలో భక్తులు నిండిపోయారు. బయట ఏటీసీ వరకూ క్యూ లైన్లలో భక్తులు వున్నారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులకు శ్రీవారి సేవకులు ఉచిత ప్రసాదాన్ని, మంచినీరు అందిస్తున్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం ఉచిత దర్శనం క్యూలైన్‌లోకి ఉదయం ఏడు గంటలకు ప్రవేశించిన భక్తులకు తిరుమల శ్రీవారి దర్శనం 18 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. గురువారం తిరుమల శ్రీవారిని 63,826 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 27,530 మంది భక్తులు తలనీలాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.23 కోట్ల ఆదాయం వచ్చిందని టిటిడి అధికారులు తెలిపారు.

టీటీడీ ఈవోను కలిసిన గౌతమ్ హరి సింఘానియా

రేమండ్స్ గ్రూప్ సీఎండీ గౌతమ్ హరి సింఘానియా తిరుమల శ్రీపద్మావతి విశ్రాంతి భవనంలో శుక్రవారం టీటీడీ ఈవో జె.శ్యామలరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముంబైలో శ్రీబాలాజీ మందిర్ నిర్మాణం, తిరుమల ఎస్వీ ఉన్నత పాఠశాలలో సింఘానియా ఎడ్యుకేషనల్ ట్రస్టు సహకారంతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను రేమండ్స్ గ్రూప్ సీఎండీ టీటీడీ ఈవోతో చర్చించారు.

భక్తులకు అందుబాటు ధరల్లో

నాణ్యమైన ఆహార పదార్థాలు

రాష్ట్ర టూరిజం మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి- తిరుమల: కొండపై ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించి దేవరాగం హోటలను రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. శుక్రవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 40కి పైగా టూరిజం డిపార్ట్మెంట్‌కు సంబంధించి హోటల్లోనూ నిర్వహిస్తున్నామని కొన్ని ప్రాంతాల్లో ప్రైవేటు వ్యక్తులకు ఈ హోటళ్లను నిర్వహణ ఉందని తిరుమల కొండపై ఉన్న హోటల్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో బయట వ్యక్తులకు అనుమతించే ప్రసక్తేలేదని తెలిపారు. నిర్వహణ మొత్తం టూరిజం విభాగ అధికారులు నిర్వహిస్తారని కొన్ని నాణ్యమైన ఆహార పదార్థాలు భక్తులను అందించాలంటే కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు సహకారం కూడా అవసరమన్నారు. అయితే టీటీడీ నిబంధనల మేరకే ఈ హోటల్లో ధరలను నిర్ణయించారని ఎట్టి పరిస్థితుల్లో అధిక ధరలకు విక్రయించమని తెలిపారు. ఆయనతోపాటు తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

నగర సమస్యలు పరిష్కారమయ్యేనా..?

- తాగునీరు, పారిశుధ్యంపై చర్చ
- టిడిఆర్ బాండ్లు, అక్రమ కట్టడాలపై చర్యలుంటాయా..?
- మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో
- నేడు ఎమ్మెల్యే సమీక్ష

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: కూటమి ప్రభుత్వం అధికారంలో రావడంతో తొలిసారిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో తిరుపతి అభివృద్ధిపై ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంటుంది. నగరంలో తాగునీరు, పారిశుద్ధ్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. కానీ అధికారులు తూటూ మంత్రంగా సమస్యను పరిష్కరిస్తున్నారు తప్ప శాశ్వతంగా పరిష్కారాలు చేయడం లేదు. దీనివల్ల నగరవాసుల అష్టకష్టాలు పడుతున్నారు. నగరంలో 50 డివిజన్లో తెలుగు గంగతో పాటు కళ్యాణీ డ్యాం నీటిని అందిస్తోంది. అది ఏ మాత్రం సరిపోవడం లేదు. వేసవికాలం వచ్చిందంటే తాగునీటి సమస్య జటిలంగా ఉంటుంది. తెలుగుగంగ సామర్థ్యాన్ని పెంచుకునే చర్యలు నామమాత్రంగానే ఉంది ఇటు కళ్యాణి డ్యాం కూడా సామర్థ్యం పెంపుపై ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. తిరుపతి యాత్రాస్థలం కావడంతో రోజుకు లక్ష మంది భక్తులు రాకపోకలు సాగిస్తున్నారు. బాలాజీ రిజర్వాయర్‌పై ఎమ్మెల్యే దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పారిశుధ్యం అధ్వానం..

నగరంలో పారిశుధ్యం పనులు అస్తవ్యస్తంగా ఉంది. కేవలం రైల్వేస్టేషన్ తిరుమల బైపాస్ రోడ్డు మాత్రమే పారిశుధ్యం మెరుగ్గా కనపడుతుంది. బస్టాండు నగరంలోని పలు డివిజన్లో పారిశుద్ధ్య సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మురికివాడ ప్రాంతాల్లో పరిశుద్ధ పనులు సక్రమంగా చేయడం లేదని విమర్శలున్నాయి. ఎక్కడపడితే అక్కడ మురుగు కాలువలో చెత్తాచెదారం పెరుగుపోవడమే కాకుండా రోడ్లపై కూడా చెత్తాచెదారం కనబడుతూనే ఉన్నాయి. కొర్లగుంట మారుతీనగర్, ఎయిర్ బైపాస్ రోడ్డు, లక్ష్మీపురం సర్కిల్, రైల్వేకాలనీ, సుందరయ్య నగర్‌లో పారిశుధ్య పనులు సక్రమంగా చేయడం లేదని, ప్రజలు విమర్శిస్తున్నారు. చిన్నపాటి వర్షం వస్తే తిరుపతి నగరం మొత్తం రోడ్లు చెరువుల తలపిస్తాయి. ముఖ్యంగా పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షంవస్తే మురుగు నీరు ప్రవాహంలో పయనిస్తుంది. సుందరయ్యనగర్, రైల్వేకాలనీ, మాల్వాని గుండం కాలువలో పేరుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తీయకపోవడం కూడా సమస్య కారణం. ఎమ్మెల్యే ఈ సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.



జోరు అందుకుంటున్న అక్రమ కట్టడాలు...

నగరంలో ఎక్కడపడితే అక్కడ అక్రమకట్టడాలు అంతస్తులకు అంతస్తులు నిర్మాణ పనులు చేస్తున్నారు. గత ప్రభుత్వహయాంలో కార్పొరేటర్ల అండచూసుకొని అనేకమంది కార్పొరేషన్ అనుమతి లేకుండా విచ్చలవిడిగా నిర్మాణాలు చేయడం వల్ల ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. అనుమతి లేక నిర్మించడం వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉన్నప్పటికీ టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారులతో కొంతమంది కార్పొరేటర్లు కుమ్మక్కయి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారు. దీనికి తోడు ప్రభుత్వస్థలాలు, కాలువలు పరంబోకు స్థలాలు కూడా కబ్జాలకు గురవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ విభాగంలో లంచాలు ఇవ్వకపోతే అక్రమ కట్టడాలకు అనుమతులు ఇవ్వడం లేదు. ఇటీవల కాలంలో చంద్రశేఖర్ రెడ్డి కాలనీలో ఓవ్యక్తి కార్పొరేషన్లను తీసుకుని ఇల్లు నిర్మించినప్పటికీ సెట్ బాగ్స్ సరిగా లేవని పేరుతో ఆ ఇంటిని కూల్చివేశారు. ఆ ఇంటి యాజమాని కోర్టును ఆశ్రయించడంతో కోర్టు టౌన్‌ప్లానింగ్ అధికారులకు చివాట్లు పెట్టడం జరిగింది. ఇలా నగరంలో టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ఇదే అదునుగా భావించి లంచాల పేరుతో అక్రమ కట్టడాలు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం చూసి చూడనట్టు వివరిస్తుంది. టౌన్ ప్లానింగ్‌లో పాతుకుపోయిన సిబ్బందిని కూడా ప్రక్షాళన చేయాల్సి ఉంటుంది.

టిడిఆర్ బాండ్లు పై సమీక్ష...

గత ప్రభుత్వ హయాంలో వారికి అనుకూలంగా ఉన్న వ్యక్తులకు టిడిఆర్ బాండ్లను కార్పొరేషన్ అధికారులు ఇవ్వడం జరిగింది. దాన్ని కొంతమంది దళారులు కార్పొరేటర్లు ఆ బాండ్లు తీసుకొని ఇతరులకు అమ్మే కొంతమంది కార్పొరేటర్లు లబ్ధిపొందారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 1250 మందికి టిడిఆర్ బాండ్లు ఇవ్వాల్సిన ఉండగా కేవలం 100లోపు మాత్రమే టిడిఆర్ బాండ్లు గత ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. మిగిలిన వారు టిడిపి అర్హుల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ఇచ్చిన బాండ్లలో అర్హులు లాభం పొందలేదని దళారులే పొందారని ఆరోపణలున్నాయి. దీని తోడు తిరుపతిలో 4వేల కోట్ల రూపాయలు టిడిఆర్ బాండ్లు అవినీతి పాల్పడ్డారని నెల్లూరు చెందిన టిడిపి రాష్ట్ర నేత ఆనం వెంకటరమణారెడ్డి ఆరోపించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు ఆరని శ్రీనివాసులు కూడా టిడిఆర్ బాండ్లను అవినీతి జరిగిందని ఆరోపించారు. శనివారం రోజు సమీక్ష చేయనున్న ఎమ్మెల్యే దీనిపై చర్చ జరిగే అవకాశం ఉందని పిడిఆర్ బాండ్లు రానివారికి బాండ్లు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. అలాగే మాస్టర్‌ప్లాన్ రోడ్లు భూమి కోల్పోయిన వారు కొంతమంది కోర్టును ఆశ్రయించారు. నగరంలో గత ప్రభుత్వ హయాంలో కొంతమంది కార్పొరేటర్లు వైసీపీ నాయకులు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ షాపులు ఏర్పాటు చేసుకుని అక్రమంగా వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారిపై ఉక్కు పాదం మోపుతారో లేదా వేసి చూడాలి గత కొన్ని రోజులుగా ఫుట్పాత్లపై ఉన్న పేదలపై మున్సిపల్ కార్పొరేషన్ ప్రదర్శించారు. ఈ సమస్యపై కూడా ఎమ్మెల్యే శ్రీనివాసులు చర్చించాలని బాధితులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

అధికారుల ప్రక్షాళన జరిగేనా..

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో గత కొన్ని సమస్యలుగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులను ఎమ్మెల్యే అరుణ శ్రీనివాసులు ప్రక్షాళన చేస్తారా లేదా వేసి చూడాల్సి ఉంటుంది. గత ప్రభుత్వ హయాంలో ఉన్న అధికారులు ఇప్పుడు కూడా కొనసాగుతున్నారు. అందులో కొంతమంది వివాదాస్పదమైన అధికారులు ఉండడం విశేషం. వివాదాస్పదమైన అధికారులను ఇక్కడే కొనసాగిస్తారా లేక వారిని బదిలీ చేస్తారా.. ఎమ్మెల్యే ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే. ఇప్పటికే ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ రెవెన్యూశాఖ, పారిశుద్ధ్య విభాగ అధికారులు తమను ఇక్కడే కొనసాగించాలని ఎమ్మెల్యేపై ఒత్తిడి తీస్తున్నారు. దీనితో మరి కొంతమంది అధికారులు టిడిపి, జనసేన, బిజెపి నేతలతో కూడా తమకు అనుకూలమైన చోటనే ఉండేవిధంగా ఒత్తిడి తీసుకొస్తున్నారు. అయితే ఈఅంశంపై కూటమిపార్టీలకు తలనొప్పిగా మారింది.

వాయులింగేశ్వరుని సేవలో ప్రముఖులు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తిలో వెలసిన వాయులింగేశ్వర స్వామిని శుక్రవారం పలువురు ప్రముఖులు వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరిలో రాష్ట్ర ఆదాయపు పన్నుశాఖ ముఖ్యకార్యదర్శి మిథాలీ మధుస్మిత, రాష్ట్రపతి భవన్‌లో జాయింట్ సెక్రెటరీగా పనిచేసే శ్రీ మన్మేతి నంద కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఇక తెలుగు చలనచిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి విచ్చేసి తాను త్వరలో తీయబోతున్న 'సంక్రాంతికి వస్తున్నారు' చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్‌ను జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి సన్నిధానంలో ఉంచి విశేష పూజలు నిర్వహించారు. కాగా వీరికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: పట్టణంలోని ఆర్‌పిబిఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతితో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శుక్రవారం ప్రతిభా పురస్కారాలు అందజేశారు. 1989-90 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో 10వ తరగతి చదివిన నాగమల్లి రాజశేఖర్, పత్తి జ్యోతిరావు, నంగనేటి సుబ్రహ్మణ్యం, ఓ.గిరిధర్, అలంధారి మణి, మల్లిఖార్జున, కైలాసం రవి, హరీష్, నారాయణ, మునికృష్ణ, శ్రీనివాసులు, బీఎస్ రామయ్య ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు బంగారు పతకం, నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేశారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన నీలిమ, ఆర్.హిమసాగర్, సీహెచ్ గణేష్‌కు రూ.4వేలు, రూ.3వేలు, రూ.2,500ల వంతున నగదు బహుమతి కూడా అందించారు. పి.హారిక, ఎం.గంగాదేవికి రూ.2వేలు వంతున నగదుతో పాటు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకట కృష్ణ, నాగ శేషు, హైమావతి, ప్రసన్న, పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

ఎస్‌బిబి మెడికేర్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- తిరుపతి టౌన్:

తిలక్‌రోడ్డులోని రెడ్డిఅండ్ రెడ్డి కాలనీ, ఎస్‌బిబి మెడికేర్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుపతి రుయా ఆసుపత్రి వారి సౌజన్యంతో 'రక్తదాన శిబిరము' ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ అధినేత కెవి.చౌదరి మాట్లాడుతూ తమ సంస్థలో అన్నిరకాల ప్రాణాధారమైన మందులు, మథర్ కేర్, బేడీ కేర్, కాస్మోటిక్స్, సర్జికల్స్ అన్ని సరసమైన ధరలకే, మంచి నాణ్యమైన మందులను అందించుచున్నామని తెలియజేశారు. సంవత్సరం నుంచి తమను ఆదరించిన ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, మెడికల్ డిస్ట్రిబ్యూటర్లకు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

నేడు ఉచిత రేబీస్ టీకాలు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా శ్రీకాళహస్తి ప్రాంతీయ పశువుల ఆసుపత్రిలో శనివారం ఉదయం 9గంటలకు శునకాలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగా వేయనున్నట్లు సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్‌వీ శ్రీకాంత్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కుక్కల పెంపకం వాటి ఆరోగ్య సంరక్షణ పై వాటి యాజమానులకు అవగాహన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు. ఈఅవకాశాన్ని కుక్కల పెంపకదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన డాక్టర్ శ్రీకాంత్ బాబు కోరారు. లూయిస్ పాశ్చర్ అనే శాస్త్రవేత్త 1885 జూలై 6వ తేదీన పిచ్చికుక్క కరిచిన బాలుడిపై తొలిసారిగా రేబిస్ టీకాలు విజయవంతంగా ప్రయోగించినందున ప్రతి యేటా ప్రపంచవ్యాప్తంగా జూనోసిస్ డే నిర్వహిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

విద్యార్థుల విద్య, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

ప్రజాశక్తి- రేణిగుంట

విద్యార్థులతో కూర్చొని పాఠాలను పరిశీలిస్తున్న కలెక్టర్

రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రభుత్వం నుండి అందిన యూనిఫారం, షూ, బ్యాగ్, పుస్తకాలు విద్యార్థులకు సత్వరమే పంపిణీ చేసి వాటిని వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని వంద శాతం విద్యార్థుల నమోదు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని విద్యార్థుల విద్య, ఆరోగ్యం పట్ల అధికారులు శ్రద్ధ వహించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. విద్యార్థులు 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు రెసిడెన్షియల్ పాఠశాలలో ఉన్నాయని ప్రిన్సిపల్ హరిబాబు తెలుపుతూ 480 మొత్తం విద్యార్థులకు గురుకుల పాఠశాల సామర్థ్యం ఉండగా 430 మంది పాఠశాలలో నమోదు అయ్యారని తెలిపారు. కలెక్టర్ అటెండెన్స్ పరిశీలించి మాట్లాడుతూ అబ్సెంటీ విద్యార్థులను తిరిగి పాఠశాలకు పంపేలా, మిగిలిన పాఠశాల సామర్థ్యం నిండేలా నిబంధనల మేరకు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్డెన్ లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేయగా వారు సెలవులో ఉన్నారని వివరించారు. విద్యార్థులతో కలెక్టర్ ఆప్యాయంగా మాట్లాడుతూ ఉదయం ఏమి టిఫిన్ చేశారని ఆరా తీయగా పొంగల్ చట్నీ పెట్టారని తెలిపారు. ఎలా చదువు చెప్తున్నారు, ఎలా ఉంది ఆహారం అని, పుస్తకాలు యూనిఫాం ఇచ్చారా అని విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. తరగతి గదిలో హిందీ ఉపాధ్యాయురాలు టీచింగ్ స్కిల్స్ పరిశీలించారు. పిల్లలకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు పాఠాలు సరిగా చెప్తున్నారా అని విద్యార్థుల్ని అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాల నుంచి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సూర్యనారాయణకు ఫోన్‌లో మాట్లాడి అబ్సెంట్ ఉన్న విద్యార్థులను తిరిగి పాఠశాలకు తెచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే యూనిఫాం, పుస్తకాలు పంపిణీ చేయాలనీ వారంలోపు ఇవన్నీ జరిగేలా చర్యలు తీసుకోవాలని బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు. అనంతరం హాస్టల్‌లోని భోజనశాలలో అన్నం, పప్పు, స్టాక్ వివరాలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ఆదేశించారు.

ఏటీఎన్స్ లో జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్, ఏటీఎన్స్ డిగ్రీ కాలేజీ సంయుక్త ఆధ్వర్యంలో నెరవేయించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. స్థానిక సరోజినీదేవి రోడ్డులోని ఆ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం జరిగిన కార్యక్రమం ఉద్దేశించి ఆ కళాశాల డైరెక్టర్లు మోహన్ కృష్ణ, నరేంద్ర కుమార్, తిరుమలేశ్వర్ మాట్లాడుతూ తమ వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధిని కూడా అందించాలని ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 15 ఎంఎన్సి కంపెనీలు 250మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి 145 మందిని సెలెక్ట్ చేసుకున్నారన్నారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన విద్యార్థులకు వారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్లు పూర్ణిమ, రాజు, శివ, శివ కుమార్, హరి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి రూరల్‌లో కబ్జాదారుల ఆగడాలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రజల ఆస్తులు రక్షణ కరువైంది. ఎక్కడ ఖాళీ ప్లాట్లు కనబడితే అక్కడ కబ్జాచేసి అమ్ముకోవడం పరిపాటిగా మారింది. 2019లో వైసీపీ అధికంగా రావడంతో తిరుపతి రూరల్ చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాలు, కోర్టులో కేసుల్లో ఉన్న భూములు దర్జాగా కబ్జా చేసి అమ్ముకోవడం జరిగింది. తిరుపతి రూరల్ (మం) వేదాంతపురంలో వైసీపీ నేతలు అవిలాల లోకనాథ్‌రెడ్డి, వాసుదేవ రెడ్డిల ఆగడాలు మితిమీరిపోయాయి. గత రెండేళ్లగా నకిలీ పత్రాలతో బిల్డర్ శ్రీనివాసులను వేదిస్తున్న లోకనాథ్ రెడ్డి, వాసుదేవ రెడ్డిపై ఇటు రెవెన్యూ అధికారులు అటు పోలీసులు కబ్జాదారులకు వత్తాసు పలకడంతో బిల్డర్ శ్రీనివాసులు తాను కొనుగోలు చేసిన ప్లాట్లు వద్ద పనులు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. అప్పటి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదు. మంత్రి దృష్టికి తీసుకెళ్లినా కూడా బిల్డర్ శ్రీనివాసులకు న్యాయం జరగడం లేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం రావడంతో కబ్జాదారులను భర్తను పట్టాలని బిల్డర్ శ్రీనివాసులు వేడుకుంటున్నాడు. ఆయన తెలిపిన వివరాల మేరకు 1997లో కృష్ణమూర్తి మమతా వద్ద 16 ప్లాట్లను బిల్డర్ శ్రీనివాసులు కొనుగోలు చేశారు రిజిస్ట్రేషన్ కూడా చేసి ఇవ్వడం జరిగింది. వేదాంతపురం సర్వే నెం 219/10, 221/1, 221/2లో 54సెంట్లులో బిల్డర్ నిర్మిస్తున్న 16 భవనాలు పనులు చేపడుతుండగా అడ్డుకున్న లోకనాథ్ రెడ్డి, వాసుదేవ రెడ్డి ఇప్పటికే రూ.60 కోట్లు వెచ్చించానని, రూ.3కోట్లు డిమాండ్ చేస్తున్నారని బిల్డర్ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కూడా పనులు చేస్తుండగా వాసుదేవరెడ్డితో పాటు అవిలాల లోకనాథం రెడ్డి పనులు చేసే యంత్రాలను వస్తువులను తీసుకెళ్లి పోవడంతో బిల్డర్ శ్రీనివాసులు వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈవిషయం రూరల్ పోలీసులకు తెలియడంతో పోలీసులు ఘటనాస్థలానికి వచ్చి పరిశీలించి వెళ్లారు. ఈ సందర్భంగా తనకు న్యాయం చేయాలని బిల్డర్ శ్రీనివాసులు వేడుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం రావడంతో భూకబ్జా చేసేవారిపై ఉక్కుపాదం మోపాలని కోరుతున్నారు.

బాలికల చదువు సమాజానికి వెలుగు

డీఎస్పీ ఉమామహేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: బాలికల చదువు సమాజానికే వెలుగు అని శ్రీకాళహస్తి డీయస్పీ ఉమామహేశ్వర్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేటలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీయస్పీ ఉమామహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజ పరిస్థితులకు అనుగుణంగా బాలికలు కూడా ఉన్నత చదువులు అభ్యసించాల్సిన అవసరం ఉందన్నారు. బాలికలు చదువుకుంటే వారి ఇంటికి వెలుగు వస్తుందన్నారు. ఇక భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన చట్టాలపై కూడా ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. నేరాలకు పాల్పడే వారికి త్వరితగతిన శిక్షలు అమలు చేయాలనే ఆశయంతోనే భారత ప్రభుత్వం నూతన చట్టాలు అమల్లోకి తెచ్చిందని ఆయన చెప్పారు. ఇక బాలికలు మధ్యలో చదువు ఆపకూడదని కోరుకున్నారు. బాల్యవివాహాలు జరగకుండా నిరోధించాలన్నారు. సెల్ ఫోన్లు మంచికోసమే వాడుకోవాలన్నారు. సీఐ నరసింహారావు, ఎస్ఐ అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎవంటి జయసుధ, ఉపాధ్యాయులు వివిఎస్.గోపాలక్రిష్ణన్, సౌభాగ్యలక్ష్మి, మహిళా పోలీస్ దివ్య, లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

తిరుపతి సిటీ: మహిళా రక్షిక పోలీసులు చైతన్య జూనియర్ కాలేజ్ విద్యార్థులకు కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ కాలేజీ విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ ట్రిపుల్ రైడింగ్ బెట్టింగ్ గేమ్స్, ఆన్లైన్ గేమ్స్ ఆడడం వలన కలిగే నష్టాలు తెలియజేస్తూ దానివలన వారి భవిష్యత్తుకు నష్టం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనంలో రేష్ డ్రైవింగ్ చేయకూడదని, లైసెన్సు లేకుండా లైసెన్స్ లేకుండా బండి నడవడం జరిమానా కట్టవలసి వస్తుందన్నారు.

కౌన్సిల్లో చర్చించి ఆమోదిస్తాం: కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతిటౌన్:

నగరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్ అన్నారు. మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్లో వున్న కర్నాలవీధి, రైల్వే అండర్ బ్రిడ్జ్ పరిసరాలను, రైల్వేస్టేషన్ కార్నర్ నుండి కస్తూరి భాయ్ సందు, పల్లివీధి పరిసరాలను స్థానిక కార్పొరేటర్, మునిసిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు నరసింహాచారితో శుక్రవారం కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా నరసింహాచారి మాట్లాడుతూ రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మించడం సంతోషమని, అయితే కస్తూరి భాయ్ సందు నుంచి పల్లివీధికి అటు ఇటు ప్రజలు తిరిగేందుకు ఇబ్బందిగా ఉందన్నారు. ఈ విషయాన్ని కౌన్సిల్ దృష్టికి తెస్తామన్నారు. అలాగే బ్రిడ్జి వద్ద నడక దారి బ్రిడ్జి నిర్మించేందుకు ఆమోదం తెలిపినా ఇంత వరకు పనులు ప్రారంభించలేదని చెప్పడంతో అందుకు స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కస్తూరి భాయ్ సందులో గతంలో కాలువ ఉండేదని తిరిగి ప్రజల కోసం నిర్మించాలని చెప్పడంతో కమిషనర్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ పరిశీలించి నివేదిక తయారు చేయమన్నారు. రైల్వేస్టేషన్ బయట టాయ్‌లెట్లను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు శుభ్రంగా వుంచాలని సూచించారు. పల్లివీధిలోని ప్రాథమిక పాఠశాలలో చేయాల్సిన పనులను తెలుసుకున్నారు. అనంతరం మంచినీళ్ళ గుంటను పరిశీలించి అందులోని నీరు పరిశుభ్రంగా వుండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చిస్తామన్నారు. అక్కడే ఉన్న కర్మక్రియలు జరిపే స్థలాన్ని పరిశీలించారు. కర్మక్రియలకు కొంచెం విశాలమైన భవనం కావాలని 25వ డివిజన్ కార్పొరేటర్ నరసింహాచారి, 23వ డివిజన్ కార్పొరేటర్ ఆదిలక్ష్మి కుమారుడు మోహన్ కోరడంతో పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మునిసిపల్ కార్పొరేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువఅన్వేష్ రెడ్డి, డిసిపి శ్రీనివాసులు రెడ్డి, డీఈలు మహేష్, తేజశ్వీ, శానిటరీ సూపర్‌వైజర్ చెంచెయ్య, శానిటరి ఇన్సెపెక్టర్ గోపి పాల్గొన్నారు.

చెన్నూరులో డయేరియాతో మృతి చెందలేదు: కమిషనర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ప్రాంతంలోని సినిమా హాలు వీధిలో ఇద్దరు వృద్ధాప్యం వల్ల మృతి చెందారు తప్ప డయేరియా వల్ల కాదని గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చెన్నూరు లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం చేస్తున్నామన్నారు. చెన్నూరు ప్రాంతానికి మున్సిపల్ వాటర్ సప్లై కాదని , డైరెక్ట్ సప్లై వాటర్ అని పేర్కొన్నారు. తాము మున్సిపాలిటీ సప్లై వాటర్ శాంపిల్స్ ను టెస్ట్ కి పంపించగా తాగేందుకు అనువుగా వుందని వచ్చిందన్నారు. ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులను చేపడుతున్నామన్నారు.

టిటిడి విద్యాసంస్థల్లో సీట్లు పెంచాలి : రాగల ఆనంద గౌడ్

ప్రజాశక్తి - క్యాంపస్ : టిటిడి విద్యా సంస్థల్లో ఎస్వీ జూనియర్ కాలేజ్, పద్మావతి జూనియర్ కళాశాలలో కళాశాల, హాస్టల్ సీట్లు పెంచాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాయలసీమలోని పేద,మధ్య తరగతి బడుగు బలహీన వర్గాలకు చదువులకి నిలయమైన టిటిడి విద్యాసంస్థల్లో సీట్లు పెంచడానికి అవకాశాలు, సౌకర్యాలు ఉన్నా సీట్లు పెంచడంలో, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో గత పాలకులు విఫలమయ్యారని టిటిడిలోని విద్యా విభాగంలో ప్రక్షాళన జరగాలని కోరారు. టిటిడికి సంబంధంలేని వ్యక్తిని డిఈఓగా తొలగించాలని డిమాండ్ చేశారు. ఈవో టిటిడి విద్యాసంస్థలను ప్రక్షాళన చేయాలని అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఇన్నర్ వీల్ , ఆంధ్రమహిళా మండలి సహకారంతో 37 మంది పేద ప్రత్యేక ప్రతిభావంతులకు శుక్రవారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. నిర్మల (అమరావతి హాస్పిటల్స్- గూడూరు) వారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రోహిణి విచ్చేసి నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా రెడ్ సంస్థ పేదలకు ఫల సరుకులు అందించడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలి కార్యదర్శి విష్ణు వందన , ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు తనూజ రెడ్డి, కార్యదర్శి అనిత సభ్యులు స్నేహలత రెడ్డి, శశిరేఖ, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, మెదురు శ్రీనివాసఆచారి పాల్గొన్నారు.

ఎల్ఐసి యూనియన్ ఆధ్వర్యంలో రక్తదానం చేస్తున్న దాతలు

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : అఖిల భారత బీమా ఉద్యోగుల సం ఘం 74వ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా పట్టణం లోని స్థానిక ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తిరుపతి సిమ్స్ బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జి శ్రీధర్ బాబు సహకారంతో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. కేఎంఆర్ పుత్తూరు కాలేజి ఫిజియోథెరపీ విద్యార్థులు, తిరుపతి జిల్లా ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ పురుషోత్తం, సిద్ధార్థ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక ఉద్యోగులు, ఎల్ఐసి ఏజెంట్లు, దాదాపు 61 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి స్విమ్స్ వారు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ హేమాద్రి, వెంకటముని, అరవింద్, ఎత్తు రాజులు, యూనియన్ అధ్యక్షులు దస్తగిరి, కార్యదర్శి లక్ష్మణ్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు దాసరి మునెయ్య, ఎస్ఎస్ నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎల్ఐసి సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నబ్బ నాయుడుకి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి మండలం నారావారి పల్లెలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీప బంధువు నారా చిన్నబ్బ నాయుడు మృతి ఎంతో బాధాకరమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. నారా చిన్నబ్బ నాయుడు అలియాస్ నారా ప్రభాకర్ నాయుడు గురువారం సాయంత్రం అనారోగ్యంతో నారావారిపల్లెలో మృతి చెందారు. చిన్నప్ప నాయుడు మృత దేహానికి ఎమ్మెల్యే నాని పూల మాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యుల పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ గౌస్ పాషా, వి సుబ్రహ్మణ్యం నాయు డు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్లకూరు మండలం ముత్యాలపాడు లోని ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు మంచినీరు తాగేందుకు ప్యూరిఫైయర్ అందించారు. గూడూరు బాలసదన్‌లో వాషింగ్ మిషన్‌ను లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవిచంద్ర సభ్యుల సహకారంతో అందించారు. ఈ సందర్భంగా డిస్టిక్ చైర్మన్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ అధ్యక్షులు రవిచంద్ర క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. ఈ సంవత్సరం రవిచంద్ర రెడ్డిని అధ్యక్షులుగా శివయ్యను సెక్రటరీగా వీరేంద్రనాథ్‌ను ట్రెజరర్ గా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ డిస్టిక్ చైర్మన్ మల్లెమాల మురళి రెడ్డి, భయ్య రవికుమార్, గూడూరు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు సోమిశెట్టి చెంచురామయ్య, జక్కంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కళ్యాణ సాయి, జగదీష్, రూపేష్ రెడ్డి, మదనమేటి రమణయ్య పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్ లోను ఇవ్వడం లేదు..

బాధితురాలి ఆవేదన

ప్రజాశక్తి -బాలాయపల్లి : మండల కేంద్రంలో ఉన్న కెనర బ్యాంకు మేనేజర్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన చేతి వృత్తులకు సంబంధించిన రుణాలు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని మండలంలోని సుబ్రమణ్యం గ్రామానికి చెందిన నర్రెపల్లి సుజనా విలేకరుల వద్ద శుక్రవారం తమ గోడు విన్నవించారు. విశ్వకర్మ ప్రాజెక్ట్ కోసం రూ.లక్ష రూపాయలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే మండల కేంద్రంలో ఉన్న కెనరా బ్యాంక్ మేనేజర్ రూ .2,500 ఇస్తామని విద్యార్థినికి చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వ అధికారులు చెప్పినా లోను ఇచ్చేది లేదని తేల్చి చెప్తారన్నారు. విశ్వకర్మ లో ట్రైనింగ్ లో శిక్షణ పొంది రుణాలు ఇస్తే జీవనాధారంతో తమ కుటుంబాన్ని పోషించుకుంటామని పలుమార్లు ఆయన దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఎక్కడైనా సంబంధిత అధికారులు స్పందించి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన విశ్వకర్మ ట్రైనింగ్ రుణాలు మంజూరు చేసేలా ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

మంత్రి దుర్గేష్ కు ఎమ్మెల్యే ఆత్మీయ విందు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఒక్క రోజు తిరుమల పర్యటనకు శుక్రవారం విచ్చేశారు. తిరుమల పర్యటన ముగించుకుని మధ్యాహ్నం లంచ్ కు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నివాసానికి మంత్రి చేరుకోగా ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ ఆరణి శ్రీనివాసులుతో కలిసి లంచ్ తీసుకున్నారు. తిరుపతి చుట్టుపక్కల ఎకో టూరిజం అభివృద్ధి పరచాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్,ఆరణి శివ కుమార్, పొలకల మల్లికార్జున్, రాజారెడ్డి, కీర్తన, ఆకేపాటి సుభాషిణి, ఆనంద్, ఆర్కాట్ కృష్ణప్రసాద్, జనసేన పరిశీలకులు వెంకటేశ్వర రావు, బెల్లంకొండ సురేష్, బండ్ల లక్ష్మీపతి రాయల్ పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు దారి కరువు!

- పంట పొలాలే దిక్కు
- ఏళ్లు గడుస్తున్నా స్పందించని వైనం
- మనిషి చివరి మజిలీకి ఇక్కట్లు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా, దేశం, రాష్ట్రాలు అభివృద్ధి బాటలో పరుగులు పెడుతున్నాయని రాజకీయ నాయకులు పదేపదే చెబుతుంటారు. కానీ ఎన్నికల ముందు ప్రచారానికి వెళ్లినప్పుడు రాజకీయ పార్టీలు 'మేము అది చేస్తాం.. ఇది చేస్తాం..' అని మోసపూరిత హామీలు చెబుతున్నా ప్రజలు నమ్మి ఓటు వేసి గెలిపించిన తర్వాత అవి పూర్తిగా మరిచిపోతున్నారు. ఈ పరిస్థితి ఎప్పటి నుంచో జరుగుతోంది. ఇలాంటి హామీలలో కనీసం మనిషి చివరి మజిలీ అయినా ఎలాంటి ఇబ్బంది లేకుండా సమస్య ఉన్న గ్రామాలలో ప్రభుత్వాలు చొరవ చేసుకొని శ్మశాన దారి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ఇదే పరిస్థితి ప్రస్తుతం ఏర్పేడు మండలం మండలం మన్రిమంద దళితవాడలో నెలకొంది. మన్రిమందకు చెందిన వ్యక్తి ఇటీవల మరణించడంతో శ్మశానానికి వెళ్లే దారి లేక పంట పొలాల నుంచి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో ఆ గ్రామస్తులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు, రాజకీయ నాయకులకు పలుమార్లు విన్నవించుకున్నా ఎలాంటి స్పందన లేదని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. ఈ శ్మశాన దారి సమస్యకు ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని మన్రిమంద దళితవాడ వాసులు కోరుతున్నారు.

శ్మశానికి దారి సాకర్యం లేక మృతదేహాన్ని పొలాలపై తీసుకెళుతున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

డయేరియాపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి -దొరవారిసత్రం : ప్రాణాంతక వ్యాధుల్లో ఒకటైన డయేరియా బారిన పడకుండా, కలుషిత ఆహారం, తాగునీరు వంటివి తీసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి వి చైతన్య సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న స్టాప్ డయేరియా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం ఏకొల్లు విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో ఆ గ్రామ ప్రజలకు దయేరియాపై అవగాహన కలిగించారు. అటు పెద్దలలోనూ, ఇటు పిల్లల్లోనూ పలు ఆరోగ్య సూత్రాలు పాటించాలని తెలిపారు. ప్రధానంగా ఆహారం తినే ముందు, బహిర్భూమికి వెళ్లిన తరువాత తరచూ చేతులు శుభ్రపరచుకోవాలన్నారు. సురక్షితమైన శుభ్రత కలిగిన నీరు అందుబాటులో లేకుంటే ఉన్న నీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలు భుజించకూడదని తెలిపారు. ప్రతి గృహంలో ఓఆర్ఎస్‌తో పాటు చిన్నపిల్లలు ఉన్న గృహాల్లో జింక్ మాత్రలు అందుబాటులో ఉంచుకో వాలని సూచించారు. ఐదు సంవ త్సరాల లోపు పిల్లలను డయేరియా నుండి రక్షణ కల్పించడానికి చేతు లు సబ్బుతో శుభ్రపరచు కోవాలని, సురక్షితమైన నీటిని తాగించడం, పరిసరాలు శుభ్రంగా ఉంచుకో వడం, మరుగుదొడ్లను ఉపయో గించడం, ఆరు నెలల పాటు విధిగా తల్లిపాలు ఇవ్వడం వంటి ఆరోగ్య సూత్రాలు పాటించాలని తల్లులకు సూచించారు. పలు రకాల జ్వరాల బారిన పడకుండా ఉండాలంటే మన నివాస పరిసరాల్లో దోమల ఉత్పత్తికి వీలు లేకుండా నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం డోరతి, శ్రావణి, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఆశ కార్యకర్త మంజుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రం చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

చిన్నగొట్టిగల్లు: చిన్నగొట్టిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధులపై డిప్యూటీ డెమో కిరణ్ కుమార్, భాకరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తేజస్వి శుక్రవారం అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ మార్పుల దృష్ట్యా సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండా లన్నారు. కుష్టు, క్షయ వ్యాధులపై అవగాహన కల్పించా రు. కుష్టు వ్యాధికి ఖరీదైన మందులు, శస్త్ర చికిత్సలు ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ వ్యాధి గ్రస్తులకు ఉచితంగా ఎంసీఆర్ చెప్పులు పంపిణీ చేస్తారన్నారు. ఈ నెల 18 నుండి పక్షం రోజుల పాటు ఇంటింటికి లెప్రసి కేసు డిటెక్షన్ సర్వే క్యాంపెయిన్ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలకు వివరాలు తెలపాలన్నారు. ఈ నెల ఒకటి నుండి స్టాప్ డయేరియా నిర్వహిస్తున్న కారణంగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని కలుషిత నీటిని తాగితే డయేరియా వచ్చే అవకాశం వుందని, నీటిని కాచి చల్లార్చి తాగాలని తెలిపారు. తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మృదులా దేవి , ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్త గిరిజ, ఎమ్ఎల్ హెచ్ పి త్రివేణి , విద్యార్థిని విద్యార్థులు, ఆశ కార్యకర్తలు కమల, లక్ష్మి, శోభ పాల్గొన్నారు.

మా అనారోగ్యాన్ని చూసి మిల్లు మూయించారు..

- ఎమ్మెల్యేపై విమర్శలు అన్యాయం
- కుంట్రపాకం గ్రామస్తుల ఆవేదన

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ' రైస్ మిల్లు కారణంగా తాము అనారోగ్యానికి గురవడం చూసి మిల్లును ఎమ్మెల్యే నాని వెంటనే మూసి వేయించడం ఆనందంగా వుందని తిరుపతి గ్రామీణ మండలం కుంట్రపాకం గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఈ విషయాన్ని ఓ పత్రికలో తప్పుడు కథనం ముద్రించి ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో కుంట్రపాకం గ్రామస్తులు చెంచుకృష్ణయ్య, జయప్రకాష్, రామ్మూర్తి, గోవర్ధన్ విలేకరులతో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా తిరుపతి గ్రామీణ మండలం కుంట్రపాకం గ్రామ పరిధిలో శ్రీ లక్ష్మీ వెంకట మంజునాథేశ్వర రైస్ ప్రొడక్ట్స్ పేరుతో అతిపెద్ద రైస్ మిల్లు నడుస్తోందని, ఈ మిల్లు కారణంగా గ్రామంలో వయస్సు తేడా లేకుండా చాలా మంది దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నామని, తమ దినావస్థను చూసి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని జోక్యం చేసుకొని మిల్లు మూయించారని ఆనందం వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలంగా రైస్ మిల్లు కాలుష్యం కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు, స్థానిక రాజకీయ నాయకులకు వినతలు ఇచ్చి అలిసిపోయామన్నారు. గతంలో 2014లో అప్పటి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఈ సమస్యను వివరిం చామని, రాష్ట్రంలో వైసీపీ అధికారంలో కొచ్చిన వెంటనే రైస్ మిల్లు సమస్యను పరిష్కరి స్తానని హామీ ఇచ్చారన్నారు. 2019లో వైసిపి అధికారం లోకి వచ్చినా రైస్ మిల్లు సమస్య మరిచారని, మిల్లుపై ఫిర్యాదు చేసిన వారిపై బెదిరింపులకు దిగారని ఆరోపించారు. కిషోర్ అనే వ్యక్తి మొదట రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి భూమి కొనుగోలు చేసి మొదట కళాశాలకు, ఆ తర్వాత గోదాముల నిర్మాణానికి అని చెబుతూ చివరికి రైస్ మిల్లును ఏర్పాటు చేసి గ్రామస్తులను అనారోగ్యం బారిన పడేశారన్నారు. ఇన్నేళ్లుగా ఎవరూ పరిష్కరించని సమస్యను ప్రస్తుత చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మిల్లును మూయించారన్నారు. అయితే మిల్లును మూయిం చడాన్ని తప్పు బట్టి వారి అనుకూల పత్రికల్లో అబద్ధపు ప్రచారాలను కల్పించడం బాధాకరమన్నారు. నాలుగు ఎకరాల్లో విస్తరించిన ఈ రైస్ మిల్లు వల్ల గ్రామాల్లో ఊపిరితిత్తుల క్యాన్సర్, అలర్జీలు, ఆస్తమా, చర్మ రోగాలు వంటివి వచ్చి పలువురు మరణించారన్నారు. గ్రామస్తుల సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని పై ఇలాంటి దుష్ప్రచారాలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పురుషోత్తం, చెంచురెడ్డి, గురుమూర్తి, హరీష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కుంట్రపాకం గ్రామస్తులు

ప్రకృతి వ్యవసాయమే ముద్దు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: రైతులు రసాయన రహిత ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. నాగలాపురం మండలం కృష్ణాపురంలో పిఎంఏజెఎవై ద్వారా షెడ్యూలు కులాల రైతులకు ఉచితంగా ప్రకృతి వ్యవసాయ పనిముట్లైన టార్పాలిన్ పట్టలు, డ్రమ్ములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ పెంపును దిగ్విజయం చేశారన్నారు. పేదలకు అన్న క్యాంటీన్ ద్వారా భోజనం అందించనున్నారని తెలిపారు. తనను గుర్తించి టికెట్టు ఇచ్చి తన గెలుపునకు అన్నీ విధాల ఆదరించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపారు. తనకు ద్రోహం చేసిన వారు ఇంట్లోనే వున్నారని, తాను ప్రజల్లో వున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రైతులకు సబ్సిడీ జనుము, జీలగ విత్తనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస యాదవ్, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రణీత్ రెడ్డి, ఏట సుబ్బారావు, ప్రకృతి వ్యవసాయ అధికారి నీల, టిడిపి నాయకులు ఎస్ ఎం సురేష్, మండేల, కుమార్, సర్పంచ్ మహేంద్రన్ పాల్గొన్నారు.

జీవో నెంబర్ 70ని రద్దు చేయాలి

ప్రజాశక్తి- సత్యవేడు: ఆర్టీసీ ఉద్యోగులపై శిక్షలు విధించే జీవో నెంబరు 70ని వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని కోరుతూ ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సత్యవేడు డిపో వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. సత్యవేడు ఆర్టీసీ డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ కమిటీ కార్యదర్శి జయకుమార్ మాట్లాడుతూ ఆర్‌టిసి కార్మికులకు హాని కలిగించే జీవో నెంబర్ 70 ని రద్దుచేయాలని, బిఎన్ఎస్ చట్ట సవరణ చేయాలని డిమాండు చేశారు. ఉద్యోగులకు అధిక శిక్షలను అమలు చేయకుండా తప్పించి, బిఎన్ఎస్ చట్ట సవరణ చేసి డ్రైవర్లకు శిక్షలు తగ్గించేలా చర్యలు చేపట్టాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్, డిపో ఎస్‌డబ్ల్యూఎఫ్ కమిటీ అధ్యక్షులు ఏలుమలై, కమిటీ సభ్యులు మీకే రామయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు

రహదారి భద్రతా నియమాలు పాటించండి : ఎంవిఐ

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: వాహన చోదకులు రహదారి భద్రతా నియమాలు పాటించాలని శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు సూచించారు. శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి కార్యాలయంలో శుక్రవారం పాఠశాల, కళాశాలల బస్సులకు సంబంధించిన వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ దామోదర్ నాయుడు మాట్లాడుతూ కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో డ్రైవర్లు అందరూ బస్సు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అతివేగం తగదని, సెల్ ఫోన్లు ఉపయోగించకూడదని తెలిపారు. ప్రతి వాహనంతో పాటు తప్పనిసరిగా ఒక అటెండర్ ఉండాలన్నారు. విద్యార్థులు వాహనాన్ని ఎక్కేటపుడు, దిగేటపుడు వారికి సహాయపడాలని తెలిపారు. డ్రైవర్లకు వాహనాన్ని నడపడంలో కనీసం ఐదు సంత్సరాల అనుభవం ఉండాలని వయస్సు 60 ఏళ్లకు మించరాదన్నారు. ప్రతిరోజూ వాహన కండిషన్ చూసుకొని ఎప్పటికప్పుడు సరిచేసు కోవాలన్నారు. పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితిని గమనిస్తూ వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరిమితికి మించి విద్యార్థులను బస్సులలో రవాణా చేయరాదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి వారికి పాఠశాల బస్సుల విషయంలో ఏమైనా ఫిర్యాదులు ఉంటే పరిష్కరించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని బస్సు ఎక్కించేటపుడు, బస్సు నుంచి తిరిగి వచ్చినప్పుడు జాగ్రత్తగా తీసుకువెళ్లాలని దామోదర్ నాయుడు సూచించారు. పాఠశాలల యాజమాన్యాలు, డ్రైవర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ జాగ్రత్తలు తీసుకున్నప్పుడే విద్యార్థులు క్షేమంగా పాఠశాలలకు వెళ్లి రావడానికి వీలు కలుగుతుందన్నారు. పాఠశాలల యాజమాన్యాలు, డ్రైవర్లు నిబంధనలు పాటించి విద్యార్థులను క్షేమంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. ఇందులో ఎలాంటి పొరబాట్లకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవీఐ దామోదర్ నాయుడు హెచ్చరించారు.

ఎమ్మెల్యే నానిని కలిసిన అమరావతి రైతులు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: అమరావతి టు దేవస్థానం కార్యక్రమంలో శ్రీవారి దర్శనానికి వచ్చిన తమను ఆదరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ఆ రోజు చూపిన ఆప్యాయత మరువ లేనిదని అమరావతి రాజధాని ప్రాంత రైతులు అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, తిరిగి రాజధాని అమరావతి పనులు ప్రాణం పోసుకోవాలని గతంలో కోరిన కోరికలు తీరినందున రాజధాని రైతులు శ్రీ వెంకటేశ్వర స్వామికి మొక్కులు చెల్లించుకునేందుకు తిరుమలకు వచ్చారు. శ్రీవారి దర్శనానంతరం శుక్రవారం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిని కలసి భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపి ఆరోగ్య పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులందరిని పేరుపేరున ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించి, కుశల ప్రశ్నలు వేశారు. ఈ సందర్భంగా రాజధాని రైతులు మాట్లాడుతూ 'మీపై పోలింగ్ అనంతరం జరిగిన దాడి తమను ఎంతోగానో కలిసివేసింది' అని వాపోయారు. నాని మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలనలో అమరావతి నిర్మాణం పరుగులు పెడుతుందన్నారు.

క్రైం న్యూస్

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన సంఘటన తిరుపతి- పీలేరు మార్గ మధ్యంలో నాగయ్య గారి పల్లి వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. గురువారం అర్ధరాత్రి రంగంపేట నుండి తిరుపతి వైపు ద్విచక్ర వాహనంపై వెళుతున్న సురేంద్ర (45)ను పీలేరు నుండి తిరుపతి వైపు వెళుతున్న ఓ గుర్తు తెలియని వాహనం నాగయ్యగారి పల్లి వద్ద ఢీకొంది. దీంతో సురేంద్ర అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న చంద్రగిరి పోలీసులు మృతుడు ఓ ప్రైవేటు కళాశాలలో మెస్ ఇన్‌ఛార్జిగా విధులు నిర్వహిస్తున్న నెల్లూరు జిల్లా వాసిగా గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎర్ర చందనం స్వాధీనం

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: అక్రమంగా తరలిస్తున్న ఎర్ర చందనం దుంగలతో పాటు వాహనాన్ని పుత్తూరు ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రేంజర్ మాధవి కథనం మేరకు..మండలంలోని మారపరెడ్డి కండ్రిగ గ్రామ సమీపం నుండి ఎర్ర చందనం అక్రమంగా తరలిస్తున్నారని అందిన ముందస్తు సమాచారం మేరకు మారపరెడ్డి కండ్రిగ నుండి పిచ్చాటూరు మార్గంలో శుక్రవారం గస్తీ నిర్వహించారు. మారపరెడ్డి కండ్రిగ గ్రామం వెనుకనున్న అటవీ ప్రాంతం నుండి వస్తున్న తమిళనాడుకు చెందిన టీఎన్ 20 డీహెచ్ 2826 నెంబర్ గల బొలెరో వాహనంపై దాడి చేశామని వాహనంలో ఉన్న వ్యక్తులు పరారయ్యేందుకు ప్రయత్నించారన్నారు. వారిని వెంబడించి చిన్నబ్బ అనే ఒక వ్యక్తిని అదుపులోకి తీసు కున్నామని తెలిపారు. పట్టు బడిన 45 ఎర్ర చందనం దుంగలతో పాటు పట్టు బడిన వాహనంతో సహా సుమారు రూ.11 లక్షలు విలువ చేస్తుందని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఆర్ఎస్ చైతన్య, ఎఫ్‌బిఓ సురేష్‌కుమార్, నీలకంఠం వాసు, భోగరాజు, యువరాజ్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

విద్యా సామగ్రిని పంపిణీ చేస్తున్న దాతలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని 17వ వార్డు కు చెందిన మాజీ మున్సి పల్ వైస్ ఛైర్మన్ ఆనంగి ఆనంద్ దాత సహకారం తో పుత్తూరు దళిత వాడ ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులకు తన సొంత నిధుల ద్వా రా పలకలు, పుస్త కాలు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు వంటి విద్యా సామగ్రిని శనివారం స్థానిక కౌన్సిలర్ భువనేశ్వరి, ఆనంగి ఆనంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఏదైనా పుస్తకాలు, వివిధ విద్యా సామగ్రి ఇస్తే బాగుంటుందని చెప్పారని, ఆయన ఆదేశాలు మేరకు ఇవి ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎం అంకయ్య, వెంకటేష్, గోపి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: నారాయణవనం మండల పరిధిలోని అరణ్యం కండ్రిగ పంచాయతీలోని గోవిందప్ప నాయుడు కండ్రిగ గ్రామంలోని యూపీ స్కూలులో పేద విద్యార్థులకు శ్రీ కైలాస నాథకోనలోని సుబ్రహ్మణ్యం స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్ఐసి యూనియన్ ఆధ్వర్యంలో

శ్రీకాళహస్తి రూరల్: ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ 74వ ఆవిర్భావ వారోత్సవ వేడుకలను యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సంయుక్తంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరిం చుకుని వేడం పంచాయతీలోని భైరవ ఎస్టి కాలనీలో 40 మంది విద్యార్థులకు విద్య సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీకాళహస్తి బ్రాంచ్ ఎల్ఐసి ఐసీఈయూ కార్యదర్శి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలని, అలా చదివినప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని పేర్కొన్నారు. విద్యార్థు లు చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్, ఐసీఈయూ అధ్యక్షులు సాయి, సభ్యులు గోపి, జహింగర్, యువ నేస్తం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మొక్కులు తీర్చుకున్న టిడిపి అభిమాని

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి , గాలి భాను ప్రకాష్ ఎమ్మెల్యే అయిన సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతుడైన మణి, వారి కుటుంబ సభ్యులు గేటు పుత్తూరులో వెలసిన శ్రీ గోవిందమ్మ ఆలయంలో అభిషేకం చేసి ముక్కుబడి తీర్చుకున్నారు. మణి అంగవైకల్యం వున్నా అతనికి వచ్చిన పెన్షన్ డబ్బుతో తన సొంత ఖర్చులతో గోవిందమ్మ ఆలయంలో అభిషేకం చేసి చంద్రబాబు నాయుడు, గాలి భాను ప్రకాష్ నిండు నూరేళ్ల ఆరోగ్యంతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో 10వ వార్డు టిడిపి ఇన్‌ఛార్జి డిజి ధనపాల్, పుత్తూరు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, నగరి నియోజకవర్గ బీసీ సెల్ కార్యదర్శి డి శ్రీనివాసులు, సాయి, గోవింద పాళ్యం టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): స్విమ్స్ ఆధ్వర్యంలోని శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో శుక్రవారం కొటాల పిహెచ్ సి పరిధిలోని ఎ.రంగంపేటలోని సచివాలయంలో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతోంది. ఇందులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. నరసింగాపురం లోనూ పింక్ బస్ ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్య భాను, సర్పంచ్ యర్రయ్య, గ్రామ కార్యదర్శి శిరీష, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అందుబాటులో 'స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ హెల్త్ కేర్' సేవలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: దేశంలోని అతిపెద్ద రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్) భారతదేశంలోని 50కి పైగా నగరాల్లో తన హోమ్ హెల్త్ కేర్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఆనంద్ రాయ్ మాట్లాడుతూ నేటి వినియోగదారుల అవసరాలను తీర్చడంలో సాంకేతికత కీలకమన్నారు. గృహ ఆరోగ్య సంరక్షణ సేవలను ప్రారంభించడం అందుబాటులో ఉన్న ఆరోగ్య సంరక్షణ పరిష్కారాల ద్వారా మెరుగైన అనుభవాన్ని వినియోగదారునికి అందించేందుకు తీసుకుంటున్న చర్యలుగా పేర్కొన్నారు. వినియోగదారులు ఇప్పుడు స్టార్ హెల్త్ మొబైల్ యాప్ ద్వారా అనేక రకాల వ్యాధుల చికిత్సలకు వంద శాతం నగదు రహిత గృహ ఆరోగ్య సంరక్షణ సౌకర్యాన్ని పొందవచ్చని వివరించారు. దేశ జనాభా 1.4 బిలియన్లకు మించి ఉండటంతో, దేశం గణనీయమైన ఆరోగ్య సంరక్షణ సవాళ్లను ఎదుర్కొంటుంది. వీటిలో పరిమిత మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సంరక్షణ సేవలు అందించేవి ఉన్నాయి. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ అందుబాటులో, సరసమైన ఆరోగ్య సంరక్షణను అందిస్తున్నామన్నారు. వినియోగదారులు మాకు కాల్ చేయడం ద్వారా లేదా స్టార్ హెల్త్ మొబైల్ యాప్ ద్వారా జ్వరం, అక్యూట్ గ్యాస్ట్రోఎంటెరిటిస్, యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్, అక్యూట్ గ్యాస్ట్రిటిస్‌తో సహా ఇతర వ్యాధులకు చికిత్స పొందవచ్చు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రైమరీ, క్రిటికల్ కేర్, ఇంటిగ్రేటెడ్ హెల్త్ కేర్ సర్వీసెస్, నర్సింగ్, వృద్ధుల సంరక్షణ, ఫిజియోథెరపిస్టులు, శిశు సంరక్షణ, ల్యాబ్ డయాగ్నోస్టిక్స్ ఫార్మసీకి వినియోగదారునికి ఇంటి వద్దకే అంతరాయం లేని సేవలు అందిస్తోందన్నారు. వీటిని వినియోగదారుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టోల్ ఫ్రీ నెంబర్ 044-69006900 సంప్రదించాలని సూచించారు.

స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ ఆనంద్ రాయ్

ఆర్.ఓ.సి.నెం.1418/2023/ఎ1

తిరుపతి నగర పాలక సంస్థ

బహిరంగ వేలము ప్రకటన

తిరుపతి నగర పాలక సంస్థకు చెందిన జి.ఎన్ మాడా వీధి మరియు జి.ఎస్ మాడా వీధి నందు పార్కింగ్ స్థలములను సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలము నిర్వహించి వాపసు చేయని గుడ్‌విల్ పద్ధతి పై స్వాధీనము చేసిన తేది నుండి ఒక సంవత్సరము కాలమునకు లీజుకు యిచ్చుటకు బహిరంగ వేలము తేది : 18-07-2024 న ఉదయం 11-00 గంటలకు కార్యాలయము నందు నిర్వహించబడును.

గమనిక : మిగిలిన వివరములు కొరకు నగర పాలక సంస్థ కార్యాలయము నందు పని వేళలో రెవిన్యూ విభాగము నుండి పొందవచ్చును.

కమీషనరు
నగరపాలక సంస్థ, తిరుపతి.

IN THE COURT OF THE 1ST ADDL. JUNIOR CIVIL JUDGE,CHITTOOR
O.S.No.853 OF 2023

BETWEEN:
P.Suresh .... Plaintiff
AND:
1) P.Surendra
2) Smt R.Sumathi ...Defendants

NOTICE TO 2nd DEFENDANT

To
Smt.R.Sumathi,
W/o R.M.Rajasekar
residing at Door No.15-113/2A, P.V.Nagar, Tirupati Town and District,
Sir,
Please take notice that the above case was filed by the plaintiff against you and another for recovery of amount due under the promissory note dated 6-9-2020 and the same is posted to **05-08-2024** for your appearance. Please attend before the above court on **05-08-2024 at 10-30 A.M** and file your objections if any either in person or through an Advocate, failing which the Ex-parte orders will be passed against you.

Sd. V.SREERAMULU NAIDU
Advocate for Plaintiff
Chittoor(AP), Date:05-07-2024

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE OF TIRUPATI
E.P. No. 103 of 2020
O.S. No. 43 of 2015
Allam Padmabala ***...Petitioner / D.Hr.,***
Vs.
A. Prameela **...Respondents / J.Dr's**
To,
J.Dr. No. 1) A. Prameela, W/o A Jayaraj,
J.Dr. No. 2) K Karuna, S/o K Subbulaiah
both are residing at Eguva Gulur Village, S.B.R. Puram Post, Puttur Mandal, Tirupati District.
Order 21 Rule 66 Sale Notices to J.Dr's 1 and 2
Please take Notice that the above Execution Petition is posted to Dt 12.07.2024 for your appearance in person or through your Advocate. Failing which the above petiton will be decided exparte.
(By the order fo the Court)
Matta Purushotham Reddy
Advocate for Plaintiff